# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 10 జూన్ 2023


## మదనపల్లె మార్కెట్‌కు వెల్లువులా టమోటాలు

### 1494మెట్రిక్ టన్నులు టమోటాలు రాక



మదనపల్లె, జూన్ 9 ప్రభాతవార్త :

టమోటా మార్కెట్‌యార్డుకు ఉన్నఫలంగా అధికమొత్తంలో టమోటాలు రావడంతో శుక్రవారం మార్కెట్‌యార్డు రైతులతో కిక్కిరిసిపోయింది. సాధారణంగా మార్కెట్‌కు 500నుంచి 600, 700మెట్రిక్ టన్నులు టమోటాలు వచ్చేవి. అలాంటిది ఒక్కసారిగా 1494మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు రావడంతో వ్యాపారస్తులు సైతం ఆశ్చర్యానికి గురయ్యారు. గత వారం రోజులుగా టమోటాలకు ధరలు పెరగడంతో మదనపల్లె చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు కర్నాటక రాష్ట్రమైన సరిహద్దు ప్రాంతాల నుంచి కూడా టమోటాలను రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చారు. అధిక మొ త్తంలో టమోటాలు రావడం వల్ల మార్కెట్‌లో ధరలుకూడా తగ్గుముఖం పట్టాయి. పదికిలోల టమోటా బాక్స్ మొదటి రకం గరిష్ట ధర రూ.280నుంచి 360ల వరకు ధరలు పలికాయి. రెండవరకం పదికిలోల బాక్స్ రూ.180నుంచి 270ల వరకు పలికాయి. రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుండడంతో పొలాల్లోని టమోటాలను ఒక్కసారిగా కోతకోసి మార్కెట్‌కు తరలించారు.












# టిడిపి హయాంలోనే రాజంపేట అభివృద్ధి

### - రెండో భద్రాద్రిగా ఒంటిమిట్ట - ఒంటిమిట్ట చెరువుకు సోమశిల ముంపు జలాలు

### - సిద్దవటం బహిరంగ సభలో నారా లోకేష్





సిద్దవటం, జూన్ 9, ప్రభాతవార్త: ఘన చరిత్ర ఉన్న రాజంపేట గడ్డపై పాదయాత్ర చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని, రెండో భద్రాద్రిగా ఒంటిమిట్ట పేరుపొందిందని, అలాగే ఒంటిమిట్ట చెరువుకు సోమశిల ముంపు జలాలు అందేలా చూస్తామని యువగళం, ప్రజాబలం గర్జనలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం యువగళం పాదయాత్ర సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట అభివృద్ధికి కృషి చేసింది తెదేపా జెండా అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మొదటిది సీపీఎస్ రద్దు అని మోసం చేశారని గుర్తు చేశారు. 3లక్షల ఉద్యోగులు నష్టపోయేలా ఇప్పుడు మళ్లీ జీపీఎస్ అంటున్నారన్నారు. మాట తప్పను, మడమ తిప్పను అన్న జగన్ సీపీఎస్ ఎప్పుడు రద్దు చేస్తావ్ అని ప్రశ్నించారు. మరో 3 లక్షల మంది ఇళ్ల పట్టాలు రద్దు చేశాడు. మరో 3 లక్షల మంది పట్టాలు వెనక్కి తీసుకోవడానికి స్కెచ్ వేశారన్నారు. ఈయనకు పేదలంటే ఎంత కక్షో నిన్నే చూశానన్నారు. దేశంలోనే ధనిక సీఎం ఊరికో ప్యాలెస్, కానీ సొంత జిల్లా కడపలో పేదలకు సెంటు స్థలం ఎక్కడ ఇచ్చాడో తెలుసా కనీసం వెళ్లడానికి రోడ్డు కూడా లేని కొండ మీద అని మండిపడ్డారు. మార్గదర్శి మీద ఫిర్యాదు లేకున్నా వీళ్ల విచారణ అంటూ హడావిడి చేయడం దుర్మార్గమన్నారు. జగన్ సొంత బాబాయ్‌ని హత్య చేసి మాపై బురద జల్లడం వారికే చెల్లిందన్నారు. జగన్ మరియు అవినాష్ కిల్డ్ బాబాయ్. నీ సొంత జిల్లా ప్రజలు చెబుతున్నారు అదిది జగనాసుర రక్త చరిత్ర అని తెలిపారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏమైందని ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. జగన్‌కు ఒక జబ్బు ఉందని మైథోమానియా సింద్రోంతో జగన్ బాధపడుతున్నాడన్నారు. ఈ జబ్బు లక్షణాలు ఏంటో తెలుసా ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు అబద్దాలు చెప్పడంఈ జబ్బు లక్షణమన్నారు. బెంగళూరులో ప్యాలెస్, హైదరాబాదులో ప్యాలెస్, తాడేపల్లిలో, ఇడుపులపాయలో, ఇప్పుడు వైజాగ్‌లో మరో ప్యాలెస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలెస్‌లు ఉన్నా పేదవాడిని అని చెబుతుండడం గమనార్హం. సిమెంటు కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టీవీ, చానెల్ ఉన్నా పేదవాడిని అని చెబుతుండడం మైథోమానియా సింద్రోం వలనే జగన్ అబద్దాలు చెబుతున్నాడన్నారు. జగన్ కటింగ్ మరియు ఫిట్టింగ్ మాస్టర్ అని ఫిట్టింగ్ అంటే మోసాడు జగన్‌కు రెండు బటన్లు ఉంటాయి. ఒకటి బ్లూ బటన్, రెండోది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్‌లో రూ.10 పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్‌లో రూ.వంద పోతుందని ఉదాహరణలతో వివరించారు. అన్నా క్యాంటీన్ కట్, పండగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు కట్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కట్, 6లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్ ఇలా అనేక ప్రజా ఉపయోగ పథకాలను తొలగించారన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకున్నాకే చంద్రబాబునాయుడు మహానాడులో మినీ మేనఫెస్టో ప్రకటించారన్నారు. ఈ మేనిఫెస్టో ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత ప్రయాణం ఇలా మహిళలకు మరింత ప్రయోజకారిగా మేనిఫెస్టో రూపొందించారన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు యువగళం నిధి నుంచి నిరుద్యోగ భృతి, రైతులకు, నిరుద్యోగులకు, యువతకు మేలు చేసే విధంగా మేనిఫెస్టో ఉందన్నారు. ఎరువులు, పురుగు మందులు దొరకని పరిస్థితి జగన్ పాలనలో ఉందని తెదేపా అధికారంలోకి రాగానే రైతు రాజ్యం తెస్తామన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఉప కులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. దళితుల్ని చంపడానికి జగన్, వైసీపీ నాయకలకు ప్రత్యేక లైసెన్సు ఇచ్చారని 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారన్నారని ఆరోపించారు. జగన్ పాలనలో మైనార్టీలను చిత్రహింసలకు గురి చేయడం ప్రతి ముస్లిం మైనార్టీ గ్రహించారని వారే తగిన సమయంలో బుద్ధిచెబుతారన్నారు. ఇసుకను దోచేసి టిప్పర్లలో బెంగళూరు, చెన్నై, హైదరాబాదు ఎక్స్‌పోర్టు చేసి కోట్లు గడిరిసడుతున్నారని చేతకాని మల్లికార్జున్‌ని కొన్ని అంశాలపై ప్రశ్నిస్తున్నారు. రాజంపేట జిలాన్ల కేంద్రం కాకుండా ఎందుకు అడ్డుకున్నారు? మెడికల్ కాలేజీ ఎందుకు రాలేదు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడానికి మీరు కారణం కాదా? ప్రభుత్వ భూములు కబ్జా చేసి నిజం కాదా? గెలిస్తే రూ.వంద కోట్లు తెచ్చి మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు ఆ నిధులు ఎక్కడ? రాజంపేటలోని ఆరు మండలాలకు ఆరుగురు కుటుంబ సభ్యులకు వాటాలు వేసి పంచేశారని తీవ్రంగా విమర్శించారు. మల్లికార్జున్ అనుచరులు భూకబ్జాలు, ఇసుక దోపిడీ, దాడులు, ఆఖరికి దళితుల శ్మశానాలు కూడా వదలకుండా కబ్జా చేస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మాచుపల్లి వంతెన రెండేళ్లలో పూర్తి చేస్తాం. టీడీపీ కార్యకర్తల్ని, నాయకుల్ని ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరిని వదిలిపెట్టను. రాజంపేటలో ఉన్నా రష్యా పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తాం అని హెచ్చరించారు.






## జగన్ అవినీతి ఆరాచక పాలన సాగనంపండి

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



రాయచోటి, జూన్ 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి అరాచక పాలనను త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు సాగనంపాలని రాయ చోటి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కు మార్ రెడ్డి ఘాటుగా విమర్శిం చారు. రాయచోటి పట్టణం తెలుగుదేశం పార్టీ నూ తన కార్యాలయంలో శు క్రవారం ఏర్పాటుచేసిన రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబు కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమా ర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి పాదయాత్రలో అబద్ధం చెప్పి ప్రజల నెత్తిన చేతులు పెట్టి బస్మా సురుడు లాగా ప్రజలను పాతాళానికి తొక్కారని ఆరోపించారు, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు సైనికుల్లా పనిచేసి తెలు గుదేశం పార్టీని గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయు డును చేయాలని రమేష్ కుమార్ రెడ్డి కోరారు. ప్రభుత్వంలో వైసిపి నాయకులు అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పోలీస్ అధికారులు కూడా న్యాయం ధర్మం విచారించడం లేదని అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికార పార్టీ నాయ కుల్లో అవినీతి అక్ర మాలు పెరిగిపోయాయని రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడు కార్యక్రమంలో బృహత్తమైన ప్రజలకు ఆమోదయోగ్యమైన మొదటి విడత ఎన్నికల మ్యానిఫెస్టో ఎంతో ఆలోచనతో ముందుచూపుతో ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మానికి గాలివీడు లక్కిరెడ్డిపల్లె రామాపురం రాయచోటి, సంబేపల్లి, చిన్నమండెం మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగం వదిలి... రాజకీయాల్లోకి...

### యల్లటూరు శ్రీనివాసరాజు చూపు...



రాజంపేట పట్టణంలోని మన్నూరులో యల్లం దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న శ్రీనివాసుల రాజు

# 75వ రోజు జనంకోసమే జనసేన పాదయాత్ర

## ప్రజాసమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం

### జనసేన డాక్టర్ మైఫోర్స్ మహేష్

**మదనపల్లెక్రైం, జూన్ 9 ప్రభాతవార్త :**



ప్రజాసమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న జనంకోసమే జనసేన పాదయాత్ర 75వ రోజుకు చేరుకుందని జనసేన పార్టీ రాయలదక్షణ కోస్తా పార్లమెంటరీ సమన్వయకర్త, స్టేట్ ఫైనాన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ మైఫోర్స్ మహేష్ తెలిపారు. మదనపల్లె నియోజకవర్గంలో 75 రోజుల పాటు కొనసాగిన పాదయాత్రలో అనేక ప్రజాసమస్యలను గుర్తించి, పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. ముఖ్యంగా కుంకివారిపల్లి రోడ్డు సమస్య, పట్టణంలోని అన్ని కాలనీలో తాగునీటి సమస్య, మురికినీటికాలువ నిర్మాణం, దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు వంటి సమస్యలపై మున్సిపల్ కమీషనర్‌కు విన్నవించటం, సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనలు చేపట్టడం జరిగింది. 75రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేయటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ మదనపల్లె రూరల్ మండలం కాశీరావుపేటలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి ప్రారంభించిన పాదయాత్ర, అనేక పల్లెల మీదుగా మదనపల్లెకు చేరుకోవ టం జరిగిందన్నారు. తన చేసిన పాదయాత్రలో పల్లెల్లోని అనేక సమస్యలను గుర్తించటం జరిగిందన్నారు. వీటి పరిష్కారం కోసం అధికారులకు విన్నవించటం జరిగిందన్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించటంలో విఫలమైతే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్త పోరాటాలు చేయటం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులకు 20రోజుల గడువు ఇవ్వటం జరిగిందన్నారు. అపై జనసేన పార్టీ అధ్వర్యంలో ఉద్యమాలు తప్ప వన్నారు. ముఖ్యంగా పాదయాత్ర సందర్భంగా ప్రజలు జనసేన పార్టీని బాగా అదరించటం జరిగిందన్నారు. పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకోవటం శుభపరిణామం అన్నారు. తమ పార్టీని అదరించిన ప్రజలకు రుణ పడి వుంటామన్నారు. రాబోవు ఎన్నికల్లో జనసేన పార్టీని గెలుపించు కోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై వుందన్నారు. కార్యకర్తలు అధినేత ఆదేశాలను శిరసావ హిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు రామ్మూ ర్తి, సిద్దయ్య, సుభాష్, దిసూజా, శ్రీనాథ్, పవన్, నరేష్, అయాజ్, జాఫర్, మహిళా నాయకురాళ్లు మల్లికా, శోభ, రూప, సునీత, శ్రీదేవి పాల్గొన్నారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్దరించాలి

## ఏఐటియుసీ నియోజకవర్గ కార్యదర్శి వేణుగోపాలరెడ్డి

**బి.కొత్తకోట, జూన్ 9, ప్రభాతవార్త:**



ప్రభుత్వం భవన నిర్మాణం సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్దరించాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం బి.కొత్తకోట పట్టణంలో భవన నిర్మాణ కార్మిక, కార్పెంటర్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి, బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల పెండింగ్‌లోని క్లైంలకు వెంటనే నిధులు మంజూరు చేయాలన్నారు. 2007లో అప్పటి సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడానికి భవన నిర్మాణ ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారని ఈ బోర్డు ద్వారా రాష్ట్రంలోని 22 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకొని సంక్షేమ ఫలాలు పొందారని తెలిపారు. కార్మికుల సభ్యత్వం రూపంలో యజమాని నుంచి సెస్ రూపంలో వసూలు చేయబడిన కోట్ల రూపాయలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయా లన్నారు. 55 ఏళ్లు నిండిన కార్మికులకు రూ.5వేలు పెన్షన్, లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కార్మికుడు లేదా కార్మికురాలు కుమార్తెల వివాహాలకు విద్యార్హతతో సంబంధం లేకుండా రూ.40వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని భవన నిర్మాణ, కార్పెంటర్ ఇతర కార్మికుల సమస్యలపై ఈనెల 20న జరిగే చలో విజయవాడను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు కుమార్, నాగరాజు, కదిరప్ప, మున్తాన్, కుమార్‌రెడ్డి, వెంకట కృష్ణ, ఆదిరెడ్డి, సద్దాం హుసేన్ పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో గ్రామ వాలంటీర్ మృతి

**పెద్దతిప్ప సముద్రం జూన్ 9, ప్రభాతవార్త**



పిటిఎం మండలానికి చెందిన టి సదుం గ్రామపంచాయతీ గ్రామంలో నివాసముంటున్న బంట్రోతు వెంకటప్ప కుమారుడు అయిన తలారి జయచంద్ర (26) కూలి పనికి వెళ్లి అల్లనేరేడు తోటలో కాయలు కోస్తూ విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన సంఘటన పిటిఎం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి పెద్ద తిప్ప సముద్రం మండలంలోని టి. సదుం గ్రామానికి చెందిన బంట్రోతు వెంకటప్ప కుమారుడు తలారి టి.జయచంద్ర (26) గ్రామ సచివాలయ వాలం టరీగా పనిచేస్తుండేవాడని తమ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని శుక్రవారం రోజున దినసరి కూలి పనిపై అనంతపురం గ్రామం సమీపంలో ఉన్న వ్యవసాయ పొలంలో అల్ల నేరేడు కాయలు కోయడానికి వెళ్లి చెట్టు ఎక్కి నేరేడు కాయలు వస్తుండగా ఆ చెట్లు మధ్యలో ప్రమాదవశాత్తు కరెంటు తీగలు అతనికి షాక్ తగలడంతో చెట్టు పైనుంచి కింద పడిపోయాడు వెంటనే ఆ ప్రాంతంలో ఉన్నవారు గమనించి తమ సొంత వాహనం ద్వారా హుటాహుటిన చికిత్స నిమిత్తం బి కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో డాక్టర్లు పరీక్షించగా అప్పటికే అతను మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు. మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదన పల్లి ఆసుపత్రికి తరలించి విద్యుత్ ప్రమాదం జరిగిన సంఘటనా స్థలానికి ఎస్ఐ రవీంద్ర బాబు పోలీస్ సిబ్బంది చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. ఇది ఇలా ఉండగా టి. సదుం గ్రామానికి చెందిన మృతుడు టి.జయచంద్రకు భార్య ఓ చిన్నకుమారుడు ఉన్నారు వాలంటరీగా ఉంటూ దినసరి కూలి పని కోసం వెళ్లి ఒక్కసారిగా విద్యుత్ షాక్ తో మృతి చెందడం పట్ల టి.సదుం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# యువగళం పాదయాత్రకు స్వాగతం పలికిన టీడీపీ

## పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండరామ్



**కడప వైద్యవిభాగం, జూన్ 9, ప్రభాతవార్త:**

తెదేపా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్రకు కడప నగర ప్రజలు ఘన స్వాగతం పలికారు. కడప నియోజకవర్గంలో యువగళం సారధి నారా లోకేష్ 120వ రోజు యువగళం పాదయాత్రకు టీడీపీ పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండ రామ్ ఆధ్వర్యంలో మహిళలతో మంగళ హారతి మరియు గజమాలతో స్వాగత సత్కారం చేయడం జరిగింది. అనంతరం టీడీపీ పద్మశాలి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండరామ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన దృష్టిలో ఉంచుకొని తెదేపా ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకుంటూ యువగళం పాదయాత్రను ప్రజలు విజయవంతం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు చిట్టిబోయిన సుబ్బరాయుడు, కడప బీసీ సెల్ అధికార ప్రతినిధి యాదవ్, పీర్ల గంగాధర్ యాదవ్, జయకుమార్, ఆనంద్, జనార్ధన్‌రెడ్డి, గోవింద్, వాసు మరియు పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# టిడిపితోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు

## మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్

**మదనపల్లెక్రైం, జూన్ 9 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు, గ్యారెంటీ టిడిపితోనే సాధ్యమని టిడిపి నియో జకవర్గ పరిశీలకులు చలపతినాయుడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ నాలుగేళ్ళ వైసిపి పాలనలో రాష్ట్రం 30ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందన్నారు. రాష్ట్రం బాగుకోసం ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు మీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ప్రారంభించనున్నారన్నారు. దీని కోసం మహిళలు, రైతులు యువకులు బిసిలకు అనేక ప్రయోజనాలు చేకూర్చేలా మ్యానిపెస్టో ప్రకటించారన్నారు. దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ జగన్ సిఎం అయ్యాక 9సార్లు కరెంటు చార్జీలు, 5పర్యాయాలు ఆర్టీసి చార్జీలను పెంచారన్నారు. మున్సిపాలిటిల్లో రిజిస్ట్రేషన్, విఎల్‌టి పన్నులు రెట్టింపు చేశారన్నారు. కుటుంబ పెద్దగా చంద్రబాబునాయుడు సిఎం అయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో వైసిపి పాలనలో అభివృద్ధి జరగలేదన్నారు. త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్న మీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను కస్లర్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్య కర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దొమ్మల పాటి యశ్విరాజ్, పట్టణ, మండలాల అధ్యక్షులు భవానిప్రసాద్, శ్రీనివాసులు, విజయ కుమార్ గౌడ్, రమణ, మైనార్టీ నాయకులు ఎస్ఎం.రఫి, ఎస్ఎ.మస్తాన్, బిసి నాయకులు మోడెం సిద్దప్ప, తులసీదర్‌నాయుడు, నీలకంఠ, మునిరత్నం, వినోద్ పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం

**రామసముద్రం, జూన్ 9 ప్రభాతవార్త**



మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయితీలోని యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంటు ప్రకాష్, మునిరాజాల జ్ఞాపకార్థంగా ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు 14టీములు పాల్గొన్నాయి. ఈ టీమ్‌లో మొదటి బహుమతి రూ.30,116, ద్వితీయ బహుమతి రూ.20,116, మూడవ బహుమతి 10,116గా నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో అలీషా, అఫ్రోజ్, వల్లాల దర్శన్‌రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మిట్స్‌విద్యార్థులు ఎల్‌టిఐమైండ్‌ట్రీ సందర్శన

**కురబలకోట, జూన్ 9 ప్రభాతవార్త :**



మిట్స్ ఇంజనీరింగ్‌కళాశాల విద్యార్థులు బెంగుళూరులోని ఎల్‌టిఐ మైండ్ ట్రీ టెక్నాలజీస్‌ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో కంప్యూటర్ సైన్ అండ్ టెక్నాలజీ విభాగంలో మూడవ సంవత్స రం చదువుతున్న విద్యార్థులు ఇండస్ట్రీ విసిట్‌లో భాగంగాసందర్శించినట్లు పేర్కొ న్నారు. విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ అనాలసిస్, అజూర్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటి, మెటావేర్ డెవలప్‌మెంటులపై విద్యార్థులకు శిక్షణను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంటు ఆఫీసర్ ద్రువద్ వర్మ, ట్రైనర్ కవిప్రియ, జున్ను, బాబు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశ ప్రశ్నాపత్రాలు

**రామసముద్రం, జూన్ 9 ప్రభాతవార్త :**

రామసముద్రం మండలంలోని ఊలపాడు పంచాయితీ దిన్నెపల్లె సమీపంలోని ఉన్న ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు చెందిన ప్రశ్నాపత్రాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. ఈనెల 11న ఆదివారం మోడల్‌స్కూల్‌లో పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పెరిగిన సృజనాత్మకత

**కడప కార్పొరేషన్, జూన్ 9, ప్రభాతవార్త:**



కడప జిల్లా వ్యాప్తంగా 62 శాఖా గ్రంథాలయాలలో మే 8 నుంచి జూన్ 11 వరకు వేసవి శిక్షణ శిబిరాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్.ఉషారాణి తెలిపారు. పిల్లలలో చదివే అల వాటు, సృజనాత్మకత శక్తి పెరిగిందన్నారు. శుక్రవారం కడప బ్రౌన్ శాస్త్రి గ్రంథాలయ సంస్థ వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సమావేశం జరిగింది. జ్యోతి ప్రజ్వలన గావించి ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ లింగాల ఉషారాణి మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలలో పుస్తక సమీక్ష, స్పోకన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, డ్యాన్స్, అతిథులతో ప్రసంగాలు, డ్రామా, వ్యక్తిత్వ వికాస ప్రసంగాలు, అంశాల వారీగా శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు. వేసవి శిబిరాలలో ఉచితంగా బోధించే రిసోర్స్ పర్సన్లను స్వచ్ఛంద కార్యకర్తలను గ్రంథాలయ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ముఖ్యఅతిథి డీఈవో వై.రాఘవరెడ్డి మాట్లాడుతూ గ్రంథా లయాలకు వెళ్లి పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానంతో పాటుగా లోకజ్ఞానం తెలుస్తుందన్నారు. చదివి చర్చించడం ద్వారా విద్యార్థులకు ఉపయోగం ఉంటుందన్నారు. సర్వశిక్ష అభియాన్ అధికారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదన్నారు. పుస్తకాలు చదవడం కారణంగా మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ అనపర్తి పిచ్చయ్య చౌదరి, ఛైర్‌పర్సన్ లింగాల ఉషారాణి, బాల వికాస్ హైస్కూల్ కరస్పాండెంట్ గంగయ్య, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, డీఈవో రాఘవరెడ్డి, ఎస్ఎస్‌సీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, గ్రంథాలయం అధికారులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్‌కుమార్, లైబ్రేరియన్ సుబ్రమణ్యం, సిబ్బంది శ్రీనివాసులు, సుబ్బమ్మ, హరికిష్ణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరో తరగతిలో ప్రవేశ పరీక్షకు హాల్ టికెట్లు విడుదల

**తంబళ్లపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే అర్హత పరీక్షకు హాల్ టికెట్లు విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు జూన్ 11వ తేదీన (ఆదివారం) ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. హాల్ టికెట్లను ఏపీఎంఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచామని, విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలిపారు.

# 12న ఐటీఐలో అప్రెంటీస్ మేళా..

**తంబళ్లపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 12వ తేదీన సోమవారం ఐటీఐ పాసైన నిరుద్యోగ యువతకు అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఐ.శేషారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అప్రెంటీస్ మేళాకు చిత్తూరు జిల్లాలోని అమరరాజా కంపెనీ, హోస్కోటలోని ఎస్సార్ ఎలక్ట్రికల్స్, తిరుపతి జిల్లాలోని శ్రీసిటి, ఎల్‌అండ్‌టీ కంపెనీల ప్రతినిదులు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఎనిర్వహించి ఎంపిక చేసుకుంటారన్నారు. అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చన్నారు. అర్హులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ ఆధార్‌కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు తంబళ్లపల్లె ఐటీఐ వద్దకు హాజరు కావాలన్నారు.

# జ్ఞాన కేంద్రం వైవీయూ కేంద్ర గ్రంథాలయం

**వైవీయూ జూన్ 9, ప్రభాతవార్త**



విద్యార్థులు పరిశోధకులు విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయాన్ని వినియోగించుకొని ప్రతిభామూర్తులుగా తయారుకావాలని యోగివేమన విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ఆకాంక్షించారు. డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయలో లభించే పుస్తక సంపద, డిజిటల్ సొకర్యాలు విశ్వవిద్యాలయ వెబ్సైట్లో నిక్షిప్తంచేస్తూ ఆధునీకరించిన వెబ్సైట్ను కులసచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్. రఘునాథ రెడ్డి, గ్రంథాలయ బాధ్యులు ఆచార్య టి.రామ ప్రసాద్ రెడ్డితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతులు మినహా మిగులు సమయాల్లో గ్రంథా లయంలో పుస్తకాలతో స్నేహం చేయాలన్నారు. పుస్తకాలు, జర్నల్స్, థీసిస్, సాఫ్ట్వేర్స్, ఈ జర్నల్స్, ఈ-డేటాబేస్, ఈ-బుక్స్ సిద్ధంగా ఉన్నాయన్నారు. స్కాలర్లకు ప్రత్యేకంగా డిజిటల్ లైబ్రరిలో గ్రామర్లీ, జింజర్, ఎస్పీఎస్ఎస్, క్విల్ బోట్, ఎండ్ నోట్, కెమి డ్రా వంటి సాఫ్ట్వేర్ లు సిద్ధంగా ఉన్నాయన్నారు. వెబ్సైట్లో ఈ కేటలాగ్ను సందర్శించి అవసరమైన పుస్త కాన్ని గుర్తించి గ్రంథాలయంలో ఆన్లైన్లోనూ, ఆఫ్ లైన్లోనూ విద్యార్థులు చదువుకునే అద్భుత అవకాశం కల్పించామన్నారు. కులసచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య మాట్లా డుతూ స్కాలర్ల పరిశోధన గ్రంథం తయారు చేసుకొనేందుకు డిజిటల్ గ్రంథా లయం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. విశ్వవిదాలయ ఐటీ నెట్ వర్కిం గ్ సెల్ సంచాలకులు ఆచార్య ఎం.వి. శంకర్, సాంకేతిక సిబ్బందిని ఉపకుల పతి అభినందించారు. కార్యక్రమంలో లైబ్రరి అసిస్టెంటు బి.ప్రసాదావు, ఆర్. విజయ కుమార్ ఉపకుల పతి పీఏ నాగరాజు, కులసచివులు పీఏ ఖాజా పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:**



కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగు లందరినీ రెగ్యులర్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సిద్దిగాల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న వ్పుడు పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చుటకు ఆంధ్ర రాష్ట్రంలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అని తేడా లేకుండా అందరినీ రెగ్యులర్ చేసి ఔట్‌సోర్సింగ్,కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన జగన్ ఇప్పుడు 2014 ముందు 5 సంవత్సరాలు సర్వీసు ఉన్న వారిని మాత్రమే రెగ్యు లర్ చేస్తామని చెప్పడం చాలా బాధాకరమన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యా లయాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతూ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు పని చేస్తూ దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రూపుమాపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# కలికిరి కేంద్ర బృందం పర్యటన

**కలికిరి, జూన్ 9, ప్రభాతవార్త:**



కలికిరి మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులను శుక్రవారం కేంద్ర జల శక్తి అభియాన్ బృందం నోడల్ అధికారి ప్రకాష్ కిచ్చీ జియో సైంటిస్ట్ ఎ.కె.పవర్ లు కలికిరి మండలంలో పర్యటించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని మహపంచా యతీలో శ్రీరాములు అనే రైతు ఏర్పాటు చేసిన ఫారంపండ్ పనులను రైతు నాటిన మామిడి మొక్కలను అధికారులు పరిశీలించారు. పారంపండ్‌లో సమృద్ధి గా నీరు ఉండడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సైనిక్ స్కూలు ఆవరణంలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ మరియు గ్రామీణ అటవీ హైటెస్టింగ్ పనులను అధికారులు పరిశీలించారు. మండలంలో డ్వామా పీడీ మద్దిలేటి ఆదేశాలతో ఎంపీడీవో గంగయ్య, ఏపీవో సుజాతలు పంచాయతీ లలో రైతులకు కూలీలకు ఉపయోగపడే పనులు కల్పించడంలో ప్రత్యేక పాత్ర వహించారు. ఆ పనులన్నింటినీ పరిశీలించిన కేంద్ర బృందం మండల స్థాయి అధికారులను శభాష్ అంటూ ప్రశంసించారు. ఇదే విధంగా భవిష్యత్తులో డ్వామా ద్వారా మరిన్ని పనులు రైతులకు, కూలీలకు పనులు కల్పించి వలస వెళ్లకుండా చూడాలని కేంద్ర బృందం అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ మద్దిలేటి, ఏపీడీ మధుబాబు, ఎంపీడీవో గంగయ్య, కలికిరి ఎస్సై ఎస్.కె.రహీముల్లా, అద్దెవారిపల్లె సర్పంచ్ గంగయ్య, కలికిరి మండలం కోఆప్షన్ మెంబర్ రిజ్వానుల్లా, వైసీపీ నాయకుడు రియాజ్ అహ్మద్, టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రికుంటపల్లె పంచాయతీ కార్యదర్శిగా గాయత్రి

**కలికిరి, జూన్ 9, ప్రభాతవార్త:**



కలికిరి మండలం మర్రికుంటపల్లె పంచాయతీ కార్యదర్శిగా గాయత్రిని జిల్లా కలెక్టర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మర్రికుంటపల్లె పంచాయతీ కార్య దర్శిగా విధులు నిర్వహిస్తున్న తిమ్మారెడ్డి ని గుట్టపాళెం పంచాయతీ కార్య దర్శిగా బదిలీ చేశారు. దీంతో మర్రికుంటపల్లె పంచాయతీ కార్యదర్శిగా నియమించిన గాయత్రి శుక్రవారం తమ ఆర్డరు కాపీని ఎంపీడీవో గంగయ్యకు అందజేసి కార్య దర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

# దక్కిపేటలో పూరిగుడిసె దగ్ధం

## రూ.60వేలు నష్టం

**మదనపల్లె క్రైం, జూన్ 9 ప్రభాతవార్త**



పట్టణంలోని దక్కిపేటలో పూరి గుడిసె అగ్నికి ఆహుతి అయ్యింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. స్థానిక దక్కిపేటలోని ఓ పూరిగుడిసెలో నివాసం ఉంటున్న మహమ్మద్ హనీఫ్ శుక్రవారం ఉదయం కట్టెలు పొయ్యి వెలిగించడం వల్ల మంటలు అదుపుతప్పి పూరిగుడిసె అంటుకొంది. దీంతో అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన అగ్నిమాపక అధికారి శివప్ప తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని గుడిసెకు అంటుకొన్న అగ్నిని ఆర్పివేశారు. అప్పటికే గృహంలోని పరకరాలు కొన్ని పూర్తిగా కాలిపోయిి. ఇంటి యజమాని సుమారు రూ.60 వేలు నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. యజమానికి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మాట ఇచ్చి మడమతిప్పిన జగన్

## టిఎన్‌టియూసి అధ్యక్షులు కొండ్రెడ్డి

**మదనపల్లెక్రైం, జూన్ 9 ప్రభాతవార్త :**



పాదయాత్రలో ప్రతిపక్ష నేతగా జగన్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక మడమ తిప్పి కార్మికులను మోసం చేవాడని టిఎన్‌టియూసి పార్లమెంటు అధ్యక్షులు గంగులప్ప అలియాస్ కొండ్రెడ్డి విమ ర్శించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లా డుతూ జగన్ పాదయాత్రదలో కలసిన కాంట్రాక్టు కార్మికులకు 2014 జూన్ 2వతేది నాటికి ఐదేళ్ళ సర్వీసు ఉన్న కార్మికులందరిని రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చారన్నారు. క్యాబినేట్ సమావేశంలో కేవలం 10వేల మందిని మాత్రమే రెగ్యులర్ చేస్తామని నిర్ణయించడం సిగ్గుచేటన్నారు. లక్షలాది మంది కాంట్రాక్టు కార్మికులను మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని కార్మికులే గద్దె దించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టిఎన్‌టియూసి నాయకులు మునిరాజ, భరత్, మధుకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# పెద్దమండ్యం తహసీల్దార్‌గా రాము

**పెద్దమండ్యం జూన్ 9 ప్రభాతవార్త**



పెద్దమండ్యం తహశీల్దార్‌గా శుక్రవారం జెరాము పదవీ బాధ్యతలు చెపట్టారు. గతంలో కలకడ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ బదలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. మండలంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఇక్కడున్న తహశీల్దారు జిల్లా కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్ళారు.

# అధికారులకు,ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు

**పెద్దమండ్యం జూన్ 9 ప్రభాతవార్త**

తాసీల్దార్ నిర్మలాదేవిని బదిలీచేసినందుకు అధికారులకు, ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డికి పెద్దమండ్యం ప్రజలు కృతజ్ఞతలు తెలియ చేశారు. తాసీల్దార్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు,తోటి సిబ్బందిని ముప్ప తిప్పలు పెట్టిందని వాపోయారు.ఏపనిసజావుగా చేయలేదని ప్రతి పనికి సమస్యలు సృష్టించడం అవిపరిష్కరించలేక ముడుపలు తీసుకుని పరిష్కరించేదన్నారు. పమార్లునాయకులకు, ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేసినా ఆమె బదిలీకి కృషి చేయడంతో సుమారు 8నెలలు పట్టిదన్నారు. విఆర్వోలకు, విఆర్ఏలకు జీలాలు పెట్టకుండా వేధించడం జరిగింది.జీతాలుపెట్టడానికి వారి నుండి కూడా ముడుపలు తీసుకుని జీతాపెట్టిన మహనీయురాలు, ఇలాంటి అధికారిణిని మండల వ్యవస్త మెదలైనప్పటి నుండి చూడలేదని,చూడబోమని ఆమెను బదిలీ చేసినఉన్నత అధికారులకు ఎమ్మెల్యే ద్వారకన్నకు మండల ప్రజలు, అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులుకు కృతజ్ఞతలు తెలియ చేశారు.

# అధికారులు ప్రజాసమస్యలపై దృష్టి పెట్టండి :ఎంపిపి

**పెద్దమండ్యం జూన్ 9 ప్రభాతవార్త**



అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై దృష్టిపెట్టాలని ఎంపిపి పూర్ణ చంద్రిక అన్నారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజల సమస్యలపై పోరాడి పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలతో వచ్చిన వారికి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలన్నా రు. అనంతరం మండలంలో వివిధ శాఖల వారు చేపట్టి పనుల వివరాలను సభలో తెలియ పరిచారు. పండింగ్‌లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. వాలర్‌షెడ్‌లో రాయితీపై అందిస్తున్న పైపలు నాసిరకంగా ఉన్నాయని వారిని మార్పు చేయాలని కోరారు. మృతి చెందిన పాడి ఆవులుకు ఇన్సూరెన్సును బాధితులకు త్వరగా అందచేయాలన్నారు. మండలం లో నెలకొన్న చిన్న సమస్యలను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో తహ సీల్దార్ రాము, ఎంపి డివోశ్రీధర్, జడ్పీటీసి పి. రమ్మ, రమేష్, కోఆప్షన్ ఖాదర్ వల్లి, మండలస్థాయి అధికారులు, సర్పంచులు బాషా, విశ్వనాథ, విశ్వనాథరెడ్డి, తిరుపాలు, కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, కేశవ,ఎంపిటీసీలు జయరాం, చ ంద్ర, రుక్మా గధరెడ్డి, కార్యదర్శులు

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

## రెండు హోటల్ దగ్ధం



ఖాజీపేట మండల పరిధిలోని కర్నూలు- కడప జాతీయ రహదారి పైన పత్తూరు గ్రామ సమీపంలో మధు సూదన్ రెడ్డి అనే వ్యక్తి నాగపట్నం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వేర్వేరుగా హోటల్ లు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. మధుసూదన్ రెడ్డికి చెందిన ఏ.యం హోటల్‌కి పక్కనే ట్రాన్స్ఫార్మర్ కలదు. శుక్రవారం నాడు సుమారు 12 గంటల సమీపంలో ట్రాన్స్ఫార్మర్ హెడ్ ఫ్యూజ్ దగ్గర షార్ట్ సర్క్యూట్ జరిగి నిప్పురవ్వలు ఎగసిపడి ఏ.యం హోటల్ కి నిప్పంటుకుని పక్కనే ఉన్న నాగపట్నంకి చెందిన వ్యక్తి హోటల్‌కు కూడా మంటలు వ్యాపించి రెండు హోటళ్ళు పూర్తిగా దగ్ధం అయ్యాయి. పట్టభద్రులు అయినప్పటికీ వ్యాపార రంగంలో రాణించాలని మొదలుపెట్టిన వ్యాపార హోటళ్లు అగ్నికి ఆహుతి కావడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. దాదాపు రెండు హోటళ్లలో కలిపి 5లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు హోటళ్ల యజమానులు వాపోయారు.

# జూన్ 30 వరకు బాల కార్మిక నిర్మూలన వేడుక..

**కడప లీగల్, జూన్ 9, ప్రభాతవార్త:**

ఈనెల 1వ తేదీ నుంచి 30 వరకు బాల కార్మికుల నిర్మూలన వేడుక సందర్భంగా అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్‌కుమార్ బీకేఎం వీధి, ఆర్‌కేఎం వీధి, వైవీ స్ట్రీట్, మూర్తి ఫొటో స్టూడియో సర్కిల్, ఖాదర్‌ఖాన్, మసీదు సర్కిల్, చెన్నూరు బస్టాండు ప్రాంతాల్లో ఉన్న షాపులలో శుక్రవారం తనిఖీలు నిర్వ హిం చారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకార్మికుల నిర్మూలన వేడుకలు నిర్వహిస్తున్నామని దీని ముఖ్య ఉద్దేశం బాల కార్మికుల నిర్మూలన, తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతగా పిల్లలను చదివించాలని, పనులకు పంపరాదని, పనులు చేయించడం చట్టరిత్యా నేరమన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం-2015 వివరించారు. కార్యక్రమంలో లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు మునిస్వామి, జాన్సన్, శ్రీనివాసులురెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ చెన్నారెడ్డి, పారాలీగల్ వాలంటీర్లు సురేష్ సహాయం, కుమారి, వరకుమార్, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# జడ్పీ ఉన్నత పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులుగా ఎం.సుబ్రమణ్యం

**కలికిరి, జూన్ 9, ప్రభాతవార్త:**



స్థానిక మండలంలోని మేడికుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు (గ్రేడ్-2)గా నియమితులైన ఎం.సుబ్రమణ్యం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న రామచంద్రారెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గం, పెద్దముడియం మండలం, కలిచర్ల జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. నూతన ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యం స్వస్థలం వాయల్పాడు. వ్యాయామ ఉపాధ్యాయులుగా 18 సంవత్సరాలు అపారమైన అనుభవం కలిగి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనా సిబ్బంది సహకారంతో క్రీడలకు ప్రాముఖ్యతను ఇవ్వడం, క్షేత్రస్థాయిలో భాష మెరుగుదలకు కృషి చేయడం, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కిషి చేస్తానన్నారు. నూతన ప్రధానోపాధ్యాయునిగా విధులు స్వీకరించిన సుబ్రమణ్యంకు పాఠశాల సిబ్బంది సాదర స్వాగతం పలికి అభినందించారు.

# మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

**మదనపల్లెక్రైం, జూన్ 9 ప్రభాతవార్త :**



స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేషస్పందన లభించింది. శుక్రవారం ఈ జాబ్‌మేళాలో 15 బహుళజాతి సంస్థల ప్రతినిదులు హాజరు కాగా 506మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసు కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ కియా, హెటిరో, టిసిఎల్ తదితర సంస్థల ఉద్యోగాలకు టెన్త్ నుంచి పీజి పూర్తి చేసిన అభ్యర్థులు హాజ రయ్యాయని వీరిలో ప్రతిభ చూపిన 236 మంది ఉద్యోగాలకు ఎంపిక య్యారన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా అభ్యనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు సమత, మోహన్‌వల్లి, గురుమూర్తి, స్కిల్ డెవలప్‌మెంటు ప్రతినిధులు హరిక్రిష్ణ, భరత్, వెంకటేష్ పాల్గొన్నారు.

# మాతృ మరణాలు తగ్గించాలి

**– డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి**

**బద్వేలు అర్బన్, జూన్ 09 ప్రభాతవార్త :**



మాతృ మరణాలు తగ్గించేందుకు ప్రతి డాక్టరు కృషి చేయాలని డిప్యూటీ డి ఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి అన్నారు. శుక్రవారం సురేంద్ర నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్లు హై రిస్క్ గర్భవతులను గుర్తించి, వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని, అంగన్వాడీ కేంద్రంలో మంచి పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. మాతృ మరణాలు తగ్గేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులను గౌరవించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు చేపట్టాలని, అలాగే ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు అనుభజ్ఞులైన వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురు వైద్య సిబ్బంది, డాక్టర్లకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా॥ అస్రఫ్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీఐఐసీ ద్వారా ఆటోనగర్ అభివృద్ధి

**పులివెందుల, జూన్ 9, ప్రభాతవార్త :**



పులివెందులలో ఏపీఐఐసీ ద్వాఅ కొత్త ఆటోనగర్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు మున్సిపల్ ఇన్‌ఛారి జ వైఎస్ మనోహ ర్‌రెడ్డి అన్నారు. పులివెందుల లోని మున్సిపల్ కార్యాల యంలో శుక్రవారం ఆటోనగర్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆటోనగర్ లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్మికులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసా ద్, కమిషనరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ, జగన్, బాబు రాయలసీమ ద్రోహులు

**వేంపల్లె, జూన్ 9, ప్రభాతవార్త :**



మోదీ, జగన్, చంద్రబాబులు రాయలసీమకు తీరని ద్రోహం చేశారని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విరుచుకుపడ్డారు. రాయలసీమకు బీజేపీ శనిగ్రహంలా, వైకాపా, టీడీపీలు రాహు, కేతువులుగా దాపురించాయని ధ్వజమెత్తారు. వీరి పాలనలో రాయలసీమకు నవమోసాలు జరిగాయన్నారు. ప్రత్యేకహోదా అమలు కాలేదని, బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ అమలు కాలేదన్నారు. జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదన్నారు. ఇలా నవమోసాలు జరిగాయని ఆయన అన్నారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ప్రైమూడు పార్టీలను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందుతుందని తులసిరెడ్డి అన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించాలి

**6 మంది వాలంటీర్లకు నియామక పత్రాలు**

**– మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి**

**బద్వేలు అర్బన్, జూన్ 09 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాలకు వివిధ పనుల మీద వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వాలంటీర్లు కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాలలో ఖాళీగా ఉన్న 6 మంది వాలంటీర్లను నియమించి వారికి మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వాలంటీర్లు సచివాలయ పరిధిలో ఉన్నటువంటి ప్రజలకు ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరే అందేలా కృషి చేయాలని, ప్రజల సమస్యలను గుర్తించి నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా వారికి అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సుమన్ రెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ, పంగా చెన్నకృ ష్ణా రెడ్డితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త భావనలతో ఐఐటి విద్యాబోధన

**వేంపల్లె, జూన్ 9, ప్రభాతవార్త :**



జ్ఞానం కంటే ఊహాశక్తి ఎంతో ముఖ్యమైనది, తీవ్రమైన తపన, సాధించగల శక్తి, వేచి ఉండే ఓర్పు, వీటిని దగ్గర చేరిస్తే మనకు మేథస్సు సమకూరినట్లేనని స్వామి బీతిహరానందజీ అన్నారు. వేంపల్లెలోని స్వామి వివేకానంద ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐఐటి తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఆధునిక పరికరాలతో, డిజిటల్ తరగతుల ద్వారా ఉత్తమమైన సిలబస్‌తో విద్యను బోధించడం ప్రశంసనీయం అని కొనియాడారు. విద్యార్థి భవిష్యత్తుకు కావల్సిన అన్ని అవసరాలను సమకూర్చడమే కర్తవ్యం అని కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి అన్నారు. సౌకర్యవంతమైన హాస్టల్ గదులను, వసతులను కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను పొందాలి

**సిఐ విశ్వనాథ్‌రెడ్డి**

**రైల్వేకోడూరు రూరల్, జూన్ 9 ప్రభాతవార్త**



విద్యాభ్యాసంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారా అభివృద్ధి చెందాలని రైల్వేకోడూరు సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ వశిష్ట డిగ్రీ కళాశాల 18వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ నారాయణవర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సిఐ విశ్వనాథ్‌రెడ్డి, షిర్డీసాయి కళాశాల ప్రిని స్పల్ చెంగల్‌రాజు, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఎస్.మస్తాన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూరు పట్టణంలో 18 సంవత్సరాలుగా వశిష్ట డిగ్రీ కళాశాలలో చక్కటి విద్యతో పాటు మంచి ఫలితాలను సాధించడంలో కళాశాలకు సాటి లేదని, మంచి విద్యతో పాటు చక్కటి ఫలితాల్లో మేటిగా కళాశాల విద్యాబోధన చేస్తున్నదని అన్నారు. ముఖ్యంగా శు క్రవారం ఫ్రెషర్స్‌డే, వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి కొత్త విద్యా ర్థులకు స్వాగతం, పాత విద్యార్థులకు వీడ్కోలు ద్వారా ఈ కార్యక్ర మాన్ని ఏర్పా టు చేశామన్నారు. ముఖ్యంగా విద్య ద్వారా ఉన్నత శిఖరాలకు చేరవచ్చని, భావి తరాలకు స్ఫూర్తిగా విద్య ద్వారా సమాజంలో విద్యార్థులు ప్రత్యేక గుర్తింపును పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి ని, చెంగల్‌రాజును, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఎస్.మస్తాన్‌ను ఘనంగా పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాలకు చెందిన శ్రీరాములు, సురేష్, గోపి, ప్రభాకర్, నాగమణి, మహేశ్వరి, శరత్, శ్రీను

# పూడిక తీతతో చెరువులకు పూర్వ వైభవం

**– కేంద్ర బృంధం సభ్యులు**

**గాలివీడు, జూన్ 09ప్రభాతవార్త:**



అమృత్ సరోవర్ పథకం కింద చేపట్టిన పూడికతీత పనులతో చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి వాటికి పూర్వ వైభవం వస్తుందని కేంద్ర బృంధం సిఎన్‌వో ప్రకాష్, జియో సైన్సిక్ పవార్‌లు అన్నారు. శుక్రవారం వారు కేంద్ర బృంధం డా వ్యమా, ఉపాధి ఎంపిడివోలతో కలిసి గాలివీడు మండలంలోని గోరాన్ చెరువు, అరవీడు, కొర్లకుంట గ్రామాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో అమృత్ సరోవర్ పథకంలో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు. తొలుత గోరాన్ చెరువు గ్రామం గాలివీడు పెద్ద చెరువు కట్టపై చేపట్టిన అమృత్ సరోవర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్థానిక ఉపాధి కూలీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో ఆజాదీకి మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 5 లక్షల చెరువులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఉందన్నారు. ప్రజల జీవన విధానం, పంటల సాగు, ఉపాధి కూలీలకు పనుల వల్ల కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి యధుభూషణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడివో శేఖర్‌నాయక్, గోరాన్ చెరువు సర్పంచ్ దీప్తి, మండల వైసిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి చిన్నరెడ్డి, స్థానిక వైసిపి నేతలు బ్రహ్మానందరెడ్డి, వెంకటాద్రి సుబ్బారెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, కొర్లకుంట అరవీడు గ్రామాల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# సిసి పల్లె రెండవ రోజు గడపగడపలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గాలివీడు, జూన్ 09ప్రభాతవార్త:**



మండలంలోని సిసి పల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. కడప వాండ్లపల్లె, ఎర్రదొడ్డిపల్లె, హరిజనవాడ, వడ్డెపల్లె, నల్లగుండ్ల పల్లె, గుర్రంవాండ్లపల్లెల్లో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను సిఎం జగన్ నాలుగేళ్ల కాలంలో తొంభై శాతానికి పైగా నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, ఎంపిటిసిలు ప్రభావతమ్మ, చిన్నరెడ్డి, సర్పంచ్‌లు కామసాని చెన్న కేశవరెడ్డి, ఉమాపతిరెడ్డి పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రలో పాల్గొన్న రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి, జూన్ 09ప్రభాతవార్త:**



రాజంపేట నియోజకవర్గం సిద్దవటం మండలంలో ప్రవేశించిన నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్రలో శుక్రవారం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రా ంప్రసాద్‌రెడ్డి తన అనుచరులతో లోకేష్‌బాబును కలిశారు. లోకేష్‌బాబు పాదయాత్రకు సంఘీభావంగా రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గాల్లో వైసిపి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలు ధరల పెరుగుదల, వైసిపి నాయకుల అవినీతి ఆరాచకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులు చేయాలని లోకేష్‌బాబు సూచించారు. టిడిపి ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు పూర్తిగా వివరించాలని లోకేష్‌బాబు రా ంప్రసాద్‌రెడ్డికి సూచించారు.

# రైతుల దళారీలను అడ్డుకుంటాం

**మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు**

**రైల్వేకోడూరు, జూన్ 9 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలో అరటి, బొప్పాయి తదితర పంటల రైతులను దళారీలు మోసం చేస్తున్న సందర్భంలో ఇక వారి ఆగడాలను సాగనివ్వమని రైల్వేకోడూరు మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు అన్నారు. శు క్రవారం కోడూరులోని వ్యవసాయ కార్యాలయంలో ఎడి కవిత, మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితోను, రైతులతోను చక్కటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడూరులో దళారీల వ్యవస్థను అడ్డుకునేందుకు ఇటీవల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి నేతృత్వంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను కలిసి వివరించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రైతులకు అందజేస్తున్నారని, తద్వారా పథకాలను సద్వినియోగం చేసుకొని రైతులు లాభసాటిలో పయనించాలన్నారు. ఎపిఒ ఉమామహేశ్వర్‌రావు మాట్లాడుతూ ఉపాదిహామి పథకం ద్వారా భూమి ఉన్న ప్రతి రైతుకు పండ్ల మొక్కలను అందజేస్తామన్నారు. సంబంధిత కార్యాలయంలో రైతు పాసు పుస్తకాలతో సంప్రదిస్తే వారికి పండ్ల మొక్కలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుధాకర్, సర్పంచ్ రామక్రిష్ణ, విపిఆర్ కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజుతో పాటు మండలంలోని సచివాలయాల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పండ్లతోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి

**ఎంపిడిఒ మోహన్**

**చిట్వేలి, జూన్ 9 ప్రభాతవార్త**



చిట్వేలి మండల పరిధిలోని రైతుల మహాత్మాగాంధీ జాతీయ ఉపాదిహామి పథకం ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను పండ్లతోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల ఎంపిడిఒ మోహన్ శుక్రవారం పేర్కొన్నారు. మొదటిదశలో 166 ఎకరాలకు దరఖాస్తులు ఆహ్వానించామని, తదుపరి రైతుల అవసరాన్ని బట్టి ఈ విస్తీర్ణాన్ని పెంచుతామని అన్నారు. ఐదెకరాల లోపు భూమి ఉన్న చిన్న సన్నకారు రైతులు ఈ పథకానికి అనర్హులని అన్నారు. మండల ఉపాదిహామి ఎంపిడిఒ చంద్రకళ, ఇసి ఓబులేశు మాట్లాడుతూ మామిడి, దానిమ్మ, జామ, సపోట, డ్రాగన్ ఫ్రూట్స్, మునగ, కొబ్బరి, చీని, నిమ్మ తదితర 14 రకాల పండ్ల తోటలు పెంపకానికి కావాల్సి న మొక్కలను విత్తు, సాగు, దుక్కి, నీటి నిర్వహణ, ఎరువులు వసతులను 3 సంవత్సరాల కాలం పాటు ఉచితంగా అందిస్తామన్నారు. రైతులు తమ గ్రామాల్లో గల క్షేత్రస్థాయి(ఫీల్డ్ అసిస్టెంట్‌లు) సహాయకులకు కాని, మండల ఉపాదిహామి కార్యక్రమంలో కాని సంప్రదించాలని వారు కోరారు.

# గాలివీడు ఎంపిడివోగా శ్రీనివాసులు రెడ్డి

**గాలివీడు, జూన్ 09ప్రభాతవార్త:**



గాలివీడు నూతన ఎంపిడివోగా ఎస్. శ్రీనివాసులురెడ్డి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. 2007 బ్యాచ్‌లో గ్రూప్-2ద్వారా ఈవోపిఆర్డీ ఎంపికైపన ఆయన ఇటీవల జరిగిన ప్రమోషన్స్‌లో కమిషనర్ ఉత్తర్వుల మేరకు గాలివీడు ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గతంలో ఇన్‌ఛార్జ్ ఎంపిడివోగా ఉన్న ఈవోపిఆర్డీ శేఖర్ నాయక్, జూనియర్‌అసిస్టెంట్ నాగరాజు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 11 నుండి 16 వరకు వైభవంగా శ్రీవారి అష్టమ బ్రహ్మోత్సవాలు

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

**బద్వేలు అర్బన్, జూన్ 09 ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 11వ తారీఖు ఆదివారం నుండి 16వ తారీఖు శుక్రవారం వరకు ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో టిటిడి వేద పండితులు ఎ.మనోహరాచార్యులు, నరసింహాచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. బ్రహ్మోత్సవాలకు అవసరమైన ఆలయ శుద్ధితో పాటు పలు ఏర్పాట్లను ముందస్తుగా పలువురు కమిటీ సభ్యులు చేపడుతున్నారు. ముఖ్యంగా 11వ తారీఖున ఆదివారం సాయంత్రం 5 గంటలకు విశ్వ కేశారాధన, పుణ్యాహవచనం, రక్షా బంధనం, మృత్యుంగ్రహణం, యాగశాల ప్రవేశం, అంకురార్పణ, గరుడపట ఆదివాసంతో పాటు పలు రకాల విశేష పూజలు జరుగును. 12వ తారీఖున సోమవారం ఉదయం ధ్వజారోహణం, దేవతా హోమం, మహాకుంభ ఆరాధన, చతుర్థార్చన, తీర్థ ప్రసాద వినియోగం, సంతాన ప్రాప్తి కొరకు గరుడ ప్రసాదం ఇవ్వబడును. అనంతరం సాయంత్రం 5 గంటలకు శేష వాహనంపైన స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 13వ తారీఖు మంగళవారం ఉదయం శ్రీ లక్ష్మీనారాయణ హోమంతో పాటు సాయంత్రం హనుమాన్ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 14వ తారీఖు బుధవారం ఉదయం 9-30 గంటలకు అంగరంగ వైభవంగా కలియుగ వైకుంఠ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అలాగే సాయంత్రం 5 గంటల నుండి గరుడ వాహనంపైన పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య స్వామివారు పుర వీధులలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 15వ తారీఖున గురువారం లక్ష్మీ హయగ్రీవ హోమం, వేద స్వస్తి, తీర్థ ప్రసాదాలు, సాయంత్రం 5 గంటల నుండి తిరుచ్చి వాహన సేవ కలదు. 16వ తారీఖు శుక్రవారం ఉదయం చతుర్థార్చన, చక్రస్నానం, సాయంత్రం 4 గంటలకు ధ్వజారోహణం, మహా పూర్ణాహుతి, కుంభ సంప్రోక్షణ, అనంతరం వైభవంగా స్వామివారి పుష్పయాగం, మహాదాశీర్వాదంతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకట రమణ, అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, సెక్రటరి గొడిసిపాటి అంకయ్య, జాయింట్ సెక్రటరి రాగల శ్రీనివాసులు, కోశాధికారి వల్లంకొండు శివ కుమార్, గౌరవ సలహాదారులు, అడ్వకేట్ జి.త్రివిక్రమ్ సింగ్, చల్లపాలుసుల శ్రీనివాసులు, మెంటా వెంకట నాగేంద్ర, కమిటీ సభ్యులు తాతనబోయిన వెంకట సుబ్బయ్య, మాడపూరు వెంకట రమణ, మాలే పెంచల్ రెడ్డి, కటారు పీరయ్య, చీదెళ్ళ రమణయ్య, సూరు వెంకట సుబ్బారావు, కె.వి.రమణ (జయరాం), కంచర్ల గంగిరెడ్డి, వనం చెన్నయ్య, జగన్నాధం పోలయ్య, సిరిగిరి నారాయణ, దిండుకుర్తి సుబ్బరాయుడు, కనమర్లపూటి శ్రావణ్ కుమార్, ఇరగయ్య, రవి శంకర్, నరేంద్రతో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు. కావున స్వామివారి బ్రహ్మోత్సవాలలో భక్తాదులందరూ పాల్గొని జరగబోవు కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు తెలిపారు.

**శ్రీవారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి :**



ఈ నెల 11వ తారీఖు నుండి 16వ తారీఖు వరకు జరగబోవు శ్రీవారి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని జరగబోవు కార్యక్రమాలను జయప్రదం చేయాలి

**– వల్లంకొండు వెంకట రమణ, ఆలయ నిర్వాహకులు.**

**14న అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం:**



శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి ఆలయ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 14వ తారీఖున జరగబోవు శ్రీవారి కళ్యాణ మహోత్సవంలో భక్తాదులందరూ విరివిరిగా పాల్గొని జయప్రదం చేయాలి. అలాగే బ్రహ్మోత్సవాలలో 6 రోజుల పాటు జరగబోవు హోమాలలో పాల్గొనదలచిన భక్తులు ఆలయానికి ఎటువంటి విరాళం చెల్లించనవసరము లేదు. హోమాలలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలి.

**– వీరేశాచార్యులు, ఆలయ అర్చకులు.**

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి భవిష్యత్‌కు బాటలు వేయండి

**– సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి**

**పోరుమామిళ్ళ రూరల్, జూన్ 09ప్రభాతవార్త:**



పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయండని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ చిన్నారుల బంగారు భవిష్యత్‌కు భరోసా మహబూబ్‌నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించండని రంగసముద్రం సర ్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, బద్వేలు యువజన నాయకుడు చిత్తగిరి ప్రణీత్‌రెడ్డి, ఎంపిటిసి మహబూబ్‌పీరా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమం కింద పాఠశాల సుందరీకరణ జరుగుతుందని మీ పిల్లల భవిష్యత్‌కి వాటిని ఉపయోగించండన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ పీరయ్య, ఎన్‌ఎంసి ఛైర్మెన్ కె. విజయభారతి, హెడ్మాస్టర్ రోశయ్య, ఉపాధ్యా యులు చిత్తా రాజానందర్‌రెడ్డి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణ రెడ్డి

**రామాపురం, జూన్ 09ప్రభాతవార్త:**



రామాపురం మండల అభివృద్ధి అధికారిగా శుక్రవారం ఎస్. సూర్యనారాయణరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈయన ముద్దనూరు మండలంలో ఈవోగా పనిచేస్తూ పదోన్నతిపై రామాపురం మండల ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపిడివోగా పనిచేస్తున్న హైదర్‌వల్లి చక్రాయపేట మండలానికి బదిలీ అయ్యారు.

# పల్లెలన్నీ పచ్చగా, స్వచ్ఛంగా ఉంచుదాం : ఎమ్మెల్యే

**రాజుపాళెం, జూన్‌9, ప్రభాతవార్త.**



నా నియోజకవర్గంలోని ప్రతిపల్లెను పచ్చని పంటపోలాలతో ముఠాకక్షలు పగప్రతీకారాలు లేని స్వచ్ఛంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తన సొంతనిధులతో ప్రతిపల్లెలో వీధిదీపాలు పాడైన చోటున మసకబారిన వీధుల్లో యల్ఇడీ కాంతులతో పల్లెలు వెలుగాలని 460 వీదిదీపాలు యంపిడిఒ సయ్యదున్నీసా సమక్షంలో పంచాయితీ కార్యదర్శులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం, వీదిదీపాలు వంటి మౌలిక వసతులను కల్పించి ప్రజలకు సేవచేస్తానన్నారు. కార్యక్రమంలో పోరెడ్డి నరశింహ్మారెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి, నాగశేషారెడ్డి, జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీకుమారి, సూర్యనారాయణరెడ్డి, గోవర్దన్‌రెడ్డి, రాజారామ్మోహన్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సాజియా, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ఉద్యోగం వదిలి... రాజకీయాల్లోకి... జనసేన వైపు...

# యల్లటూరు శ్రీనివాసరాజు చూపు

**కడప బ్యూరో, జూన్ 9 ప్రభాతవార్త**

మూడేళ్ల సర్వీసు ఉన్నా ఉన్నతస్థాయిలో ఉద్యోగాన్ని వదిలేశాడు. ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు కదిలారు. రాజకీయాల వైపు దృష్టి సారించారు. రాజకీయ పొత్తులలో తెలుగుదేశం పార్టీ, జనసేన మధ్య సయోధ్య కుదిరితే జనసేన టిక్కెట్‌ను ఆశిస్తున్న శ్రీనివాసరాజు తనదైనశైలిలో రాజంపేట రాజకీయాల్లో క్రియాశీలకంగా పావులు కదుపుతున్నారు. విజయవాడలో గ్రామీణాభివృద్ధి సంస్థలో ఉన్నతాధికారిగా పనిచేస్తున్న ఎల్లటూరు శ్రీనివాసరాజు కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. తండ్రి వెంకటరాజు నందలూరు మండలం పాటూరు సర్పంచ్‌గా పనిచేశాడు. సోదరుడు శివరామరాజు తెలుగుదేశంపార్టీ హయాంలో జడ్‌పిటిసిగా ఒకసారి, ఎంపిటిసిగా మరొకసారి గెలుపొందారు. ఇలా రాజకీయ నేపథ్యాన్ని రాష్ట్ర రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించి ప్రజా సేవ చేసేందుకు నిర్ణయం తీసుకున్నాడు. రాజంపేటలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. కడపలో గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేస్తూ డిఆర్‌డిఎ ఉద్యోగుల నేతగా చురుకైన పాత్ర పోషించడంతో పాటు వివిధ పనుల కోసం కార్యాలయంకు వచ్చే ప్రజలతో మమేకమైన శ్రీనివాసరాజు ఈ పరిచియాలను తాజాగా రాజంపేట రాజకీయాలకు మలుచుకుని ముందుకు సాగుతున్నాడు. నందలూరు మండలంలో పరిచయం అవసరం లేని యువ అధికారిగా తాజాగా రాజకీయ నేతగా ముందుకెళుతున్నారు. సేవా కార్యమాలపై ప్రజల ముందుకు వస్తున్నారు. ఇప్పటికే నందలూరు, రాజంపేట, సుండుపల్లె మండలాల్లో పర్యటించారు. మిగతా మండలాల్లో కూడా పర్యటించి రాజంపేట రాజకీయాల్లో చక్రం తిపే ్పందుకు పావులు కదుపుతున్నారు. ప్రధానంగా జనసేన సిద్ధాం తాలకు ఆకర్షితడై ఆ పార్టీలో టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. క్షత్రియ సామాజిక వర్గం బలంగా ఉన్న నియోజకవర్గంలో మొదటిసారి జనసేన అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని ఉన్నతస్థాయిలో ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. విజయవాడలో ఉద్యోగం చేస్తూ ఆ పార్టీలో క్రి యాశీలక నేతలతో మంచి సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. రాజంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు క్షత్రియ సామాజిక వర్గానికి టిక్కెట్ ఇవ్వలేదని, బలమైన సామాజికవర్గానికి ఒక్కసారి అవకాశం ఇస్తే క్షత్రియులు తమ సత్తా చాటతారని శ్రీనివాసరాజు, జనసేన ముఖ్య నేతలను కలిసి న సమయంలో మనసులోని మాట బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో రైల్వేకోడూరు నియోజకవర్గం కావాలని అడిగే జనసేన నేతలు అక్కడ రిజర్వుడు నియోజకవర్గం కావడంతో అక్క డి కంటే ఎక్కువ ఓటుబా ్యంకు కలిగిన రాజంపేట నియోజకవర్గం కేటాయించాలని కోరే అవకాశాలు న్న నేపథ్యంలో శ్రీనివాసరాజు పవన్‌పార్టీపై

# బిసి గురుకుల పాఠశాల బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ

**నందలూరు, జూన్ 9 ప్రభాతవార్త**

మహాత్మాజ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల నందు 6, 7, 8 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్లను ఈనెల 20వ తేది ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పూర్తిగా మెరిట్ విధానంలో ప్రవేశ పరీక్ష ఆధారంగా భర్తీ చేయుటకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. ఈనెల నుంచి 19వ తేది వరకు పాఠశాల పనిదినాల్లో స్థానిక నందలూరు బిసి గురుకుల పాఠశాల నందు దరఖాస్తు చేసుకున్ని ఏ తరగతుల్లో సీటు కోరుకుంటున్నారో దాన్ని మునుపటి రెండు సంవత్సరాలు కడప, అన్నమయ్య జిల్లాల్లో చదివినట్లు స్టడీ సర్టిఫికెట్, అభ్యర్థి ఆధార్, రేషన్‌కార్డు, ఫొటోలను జత చేసి 19వ తేది సాయంత్రం 4.30 గంటల లోపు అందజేసి అప్పుడే హాల్‌టిక్కెట్‌లను పొందగలరు. 6వ తరగతిలో బిసిబి-1, బిసిడి-2, ఎస్‌సి-1, 7వ తరగతిలో బిసిఎ-1, బిసిబి-2, బిసిడి-1, 8వ తరగతిలో బిసిఎ-1, బిసిబి-2, ఒసి-1, 9వ తరగతిలో బిసిఎ-1, బిసిబి-1 ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపల్ మోనికా తెలిపారు.




